సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,1 ఏప్రిల్ 2024



# ముగ్గురు వ్యక్తుల నుండి రూ.2.2 లక్షలు స్వాధీనం



**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో ముగ్గురు వ్యక్తుల నుండి 2.2 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల అధికారిమహమ్మద్ మొహిద్దీన్ తెలిపారు. ఏలూరుకు చెందిన వ్యక్తి నుండి52వేల900, కామవరపుకోటకు చెందిన వ్యక్తి నుండి 86వేల400,పెద్ద తాడేపల్లి గ్రామానికి చెందిన వ్యక్తినుండి 62వేల700రూపాయలు వారి వాహనాలలో జరిపిన సోదాలలో దొరికాయి. ఈసొమ్మునుస్థానికతహసిల్దార్ జెవిఆర్ రమేష్,తడికలపూడి ఎస్సై జయబాబుల ఆధ్వర్యంలో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారిని సత్యవేణికి అందజేశారు. ఈ నగదు ఏలూరు ట్రెజరీ ఎన్నికల అధికారికి తగిన ఆధారాలు చూపించినట్లయితే నగదు గల వ్యక్తులకు అందజేయనున్నట్లు ఎన్నికల చెక్ పోస్ట్ అధికారి మొహిద్దిన్ తెలిపారు. ఈ తనిఖీలలో చెక్‌పోస్ట్ పోలీసు సిబ్బంది కే రామకృష్ణ,జి సూర్యరావు, ఫ్లయింగ్ స్క్వాడ్ ఏఎస్ఐ స్వామి,నాగార్జున,షేక్ నాగూర్ సాహెబ్,ఎలక్షన్ ఫోటోగ్రాఫర్లు వీరమల్ల మధు, సౌజన్ సాయి పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అంబేడ్కర్ పాటల పోటీలు

**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లాస్థాయిఅంబేడ్కర్‌పాటలపోటీలు నిర్వహిస్తున్నట్లు సమత ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు టి.సంపత్ రావు ఒక ప్రకటనలో తెలిపారు, ఏప్రిల్ 11న పెనుమంట్రమండలంపొలమూరు గ్రామంలో అంబేడ్కర్‌కమ్యూనిటీ హాల్ నందు మధ్యాహ్నం 3గంటలకు ప్రముఖ బహుజన గాయకులు జైపాల్, సూరిబాబు న్యాయ నిర్ణేతలుగా పోటీలు నిర్వహించబడును అని అన్నారు, విజేతలకు 2,000,1,500, 1,000 నగదు మెమేటోంతో సత్కరించబడును వివరాలకు 9440860314ను సంప్రదించాలని సంపత్ రావు తెలిపారు.

## సువిధ ద్వారా 368 అభ్యర్థనలకు

# అనుమతులు



-రూ.81.76 లక్షల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులు సీజ్
-జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ,ఎన్ కోర్ ద్వారా అందిన అభ్యర్థనలలో ఇంతవరకూ 368 అనుమతులు ఇవ్వటంజరిగినదని జిల్లా కలక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే ఏలూరు కలక్టరేట్‌లో జిల్లా ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు.

ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ ద్వారా 601 అభ్యర్థనలు రాగవాటిలో ఇంతవరకూ 368 అను మతులు జారీ చేయగా మరో 30 పరిశీలనలో ఉన్నాయన్నారు.సరైన రీతిలో దరఖాస్తు చేయబడని203తిరస్కరించబడ్డాయన్నారు.సి-విజిల్ ద్వారా181 ఫిర్యాదులు అందగావాటిలో 95 ఫిర్యాదులను పరిష్కరిం చామన్నారు. మరో 86ఎన్నికలకు సంబంధంలేని ఫిర్యాదులు తిరస్కరించబడ్డాయన్నారు.మీడియాలో ఎన్నికలఉల్లంఘనలకువచ్చిన68 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. యఫ్.యస్.టి, యస్.యస్.టి, పోలిస్ ఎన్ఫోర్స్మెంట్ ద్వారా చేబట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా ఎన్నికలు కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తంగా రూ.81.76లక్షల విలువైన నగదు,మద్యం,ఇతర వస్తువులు సీజ్ చేశామన్నారు. నిరంతర నిఘాలో భాగముగా45 యఫ్.యస్.టి, రాష్ట్ర సరిహద్దుల వద్ద 10యస్.యస్.టి, జిల్లాలో మిగిలిన ప్రాంతములో 28 యస్.యస్.టి, 24 వీడియో సర్వేలేన్స్ బృందాలు పనిచేస్తున్నయన్నారు.ఈ బృందాల పనితీరును పరిశీలించేందుకు సంబంధిత వాహనములకు జి.పి.యస్ సిస్టంఏర్పాటు అయినదన్నారు. వీటి కదలికలను కలక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించటం జరుతుందన్నారు.

# భీమవరంలో 22 మంది వాలంటీర్ల రాజీనామా

- వారిని అడ్డుకోవడమంటే పేదల సేవలకు నష్టం కలిగించినట్లే
- బాబు, పవన్‌కు వారి ఉసురు తగులుతుంది : ఎమ్మెల్యే 'గ్రంథి'



**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రాజకీయాలు మొత్తం వాలంటీర్లు చుట్టూనే తిరుగుతున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో వాలంటీర్లను ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదంటూ ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. అయితే తమ విధుల్లో అడుగడుగునా టీడీపీ,జనసేన శ్రేణులు ఫోటోల పేరుతో వేధిస్తున్నారని ఆరోపణలు చేస్తూ పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో ఆదివారం సాయంకాలంసుమారు 22మంది వాలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అమలు కోసం ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ కోవిడ్ సమయంలో ఎంతగానో ఉపయోగపడిందని, అంతేకాకుండా అవ్వ,తాతలుకు ఒకటో తారీఖునే పెన్షన్ అందించడంతోపాటు అనేక సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకువెళ్లారని అన్నారు. టిడిపి, జనసేన నాయకుల కళ్ళు ఇప్పుడు చల్లారయా అని పేదలకు సేవ చేసే వాలంటీర్లు అంటే చంద్రబాబు,పవన్ కళ్యాణ్‌లకు అంత లోకువా? కరోనా సమయంలో వాలంటీర్లు చేసిన సేవలు మేము మర్చిపోలేదు వాలంటీర్ల ఉసురు పవన్ కళ్యాణ్, చంద్రబాబులకు తగులుతుంది అన్నారు. వాలంటీర్ల సేవలు గుర్తించకుండా వారిపై అభాండాలు వెయ్యటం ఈ ఇద్దరికే చెల్లిందని,వాలంటీర్లను అడ్డుకోవడం అంటే ప్రజలకు చేసే సేవను అడ్డుకోవడమే అని,ప్రజలందరూ వారికి అండగాఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్



**దెందులూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి,నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య ఆదేశాలపై ఆదివారం పెదవేగి సీఐ శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో దెందులూరు ఎస్సై స్వామి,సిబ్బంది పోలీస్ స్టేషన్ వద్ద రౌడీ షీటర్‌లకు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వారు ప్రవర్తించవలసిన విషయాలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై స్వామి రౌడీ షీటర్ల జీవన విధానం గురించి కుటుంబ పరిస్థితులను గురించి ప్రతిఒక్కరినిఅడిగి తెలుసుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజాశాంతికి భంగం కలిగేలగా ఎవరైనా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీలపై అభిమానం ఉన్నవారు ఎదుట పార్టీల పట్ల విష ప్రచారం చేయడం గానీ,వ్యక్తిదూషణ చేయడం గాని,సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లో పెట్టేటటువంటి పోస్టింగులనుపై స్పందించడం కానీ చేయరాదని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషనర్ నియమ నిబంధనల ప్రకారం తూచాతప్పకుండానడుచుకోవాలని,అందులకు విరుద్ధంగా ప్రవర్తించినవారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## ఐషర్ వ్యాన్లో తీసుకు వెళ్తున్న నగదు సీజ్



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్ :** ఐచర్ వ్యాన్‌లో తీసుకు వెళుతున్న రూ95వేల నగదు సీజ్ చేసినట్లు ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్ ఈఈ. పివీఎస్‌ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం జీలుగుమిల్లిలోనితహసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై వాహన తనిఖీలలో ఐచర్ వ్యాన్‌ను తనిఖీ చేయగా ఎటువంటి ఆధారాలు చూపని నగదు 95 వేలు ఉన్నట్లు గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. ఈవాహనం హైదరాబాదు నుండి జంగారెడ్డిగూడెం వెళుతుందని అన్నారు.సీజ్ చేసిననగదును ఏలూరు ఖజానా కార్యాలయానికితరలించినట్లుతెలిపారు.ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బి.సత్యనారాయణ సిబ్బంది వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తి దాయకం

-ఈస్టర్ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న జిల్లా కలక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన, సత్ప్రవర్తన, ప్రేమ, సేవా భావ గుణాలతో ఉండాలని జిల్లా కలక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక అమీనాపేట రిజర్వ్ పోలిస్ లైన్స్‌లోని సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్‌లో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో కుటుంబ సమేతంగా జిల్లా కలక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి జిల్లా కలక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వారి సతీమణి డా.మానస హాజరయ్యారు. షెరిఫ్ పాస్టర్ రెవ.డా.వర్ధనపు మిల్టన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి కలక్టర్ దంపతులకు,వారి కుటుంబ సభ్యులకు దీవెనలు అందచేసారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరలకు జిల్లా కలక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మన సమాజములో సామరస్య స్ఫూర్తినిపెంపొందించుకుంటు క్రీస్తు ప్రభువు పవిత్రమైన ఆలోచనలను స్మరించుకోవాలన్నారు. శాంతి,సౌభ్రాతృత్వం,కరుణ, క్షమ గుణం నేర్పే క్రీస్తు భోధనలు సర్వ మానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమన్నారు. కార్యక్రమములో అడిషనల్ పాస్టర్ రెవ.డానియల్ అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగం

-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**భీమవరం,మేజర్‌న్యూస్:** ఎన్నికలలోఓటు హక్కును వినియోగించుకు నేందుకు ఓటరు గుర్తింపు కార్డును చూపించి తమ ఓటును వినియోగిం చుకోవాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ప్రత్యామ్నాయంగా ఫోటో గుర్తింపు కార్డులనుచూపించిఓటు వేయవచ్చు నన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎపిక్ జారీ చేయబడిన ఓటర్లు ఓటు వేసే ముందు గుర్తింపు కోసం తమ ఎపిక్ ని పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు వేయాలన్నారు.ఎపిక్‌లభ్యంగాలేని ఓటర్లు ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు పత్రాలలో ఒకదానిని చూపించి వారి ఓటు హక్కును వినియోగించు కోవచ్చునని సూచించారు.ఆధార్‌కార్డ్, ఉపాధి హామి, బ్యాంక్, పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు,కార్మిక మంత్రిత్వ శాఖ పథకం కింద జారీ చేయబడిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్,డ్రైవింగ్ లైసెన్స్,పాన్‌కార్డ్,ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐ జారీచేసిన స్మార్ట్ కార్డ్,భారతీయ పాస్‌పోర్ట్, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం, పీఎస్‌యూలు,పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల ద్వారా ఉద్యోగులకు జారీ చేయబడిన ఫోటోతో కూడిన సేవా గుర్తింపు కార్డులు, ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు జారీ చేయబడిన అధికారిక గుర్తింపు కార్డులు, ప్రత్యేక వైకల్యం ఐడి(యుడిఐడి) కార్డ్, ఎంఓ సామాజిక న్యాయం అండ్ సాధికారత,భారత ప్రభుత్వం.పైన పేర్కొన్న 12 రకాల గుర్తింపు కార్డులను ఓటర్లు పోలింగ్ కేంద్రాలలో చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని సూచించారు.

# సంచార జాతుల అభివృద్ధి కరపత్రం ఆవిష్కరించిన సీఎం జగన్

కర్నూలు జిల్లా తుగ్గలిలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న భేటీ





**కర్నూలు/ఏలూరు,మేజర్‌న్యూస్:** కర్నూలుజిల్లాపత్తికొండ నియోజకవర్గం తుగ్గలిలో ముఖ్యమంత్రివైయస్ జగన్‌మోహన్‌రెడ్డిశనివారం సాయంత్రం సంచార జాతుల అభివృద్ధి కోసంరూపొందించినకరపత్రాన్ని ఆవిష్కరించారు. ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న నేతృత్వంలో సంచార జాతుల అభివృద్ధి కోసం ప్రణాళికలతో రూపొందించిన కరపత్రాన్ని సీఎం ఆవిష్కరించారు. కరపత్రాన్ని రిశీలించిపలు వివరాలను సీఎం వీరన్నను అడిగి తెలుసుకున్నారు.సంచార జాతుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగనన్న మళ్లీ అధికారంలోకి రావాలని కోరారు.' సీఎం జగనన్న ు మళ్లీ మీరే అధికారంలోకి రావాలి అన్నా' అనే కరపత్రం సీఎం ఆవిష్కరణ చేయడం జరిగిందని వీరన్న తెలిపారు. అనంతరం సీఎంతో సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్ పరిధిలో ఉన్న 32 సంచార జాతుల వారికి ఇంతవరకు నాలుగు సంవత్సరాల కాలంలో అందిన లబ్ధిదారు సంఖ్య,4లక్షల90వేల91 మంది అని తెలిపారు.లబ్ధిదారులకు అందిన ఆర్థిక లబ్ధి రూ.1288 కోట్ల 44లక్షల 73 వేల 1378 అందించడం జరిగిందన్నారు. ఈ అంశాన్ని కరపత్రం ద్వారా రాష్ట్రంలో ఉన్న 175 నియోజకవర్గాల్లో ఉన్న సంచారజాతుల వారికి సంఘ ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి నాలుగు సంవత్సరాలలో సీఎం జగనన్న చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తారని చైర్మన్ పెంద్ర వీరన్న వివరించారు. ఈకార్యక్రమంలో సంచారజాతులు సంఘం వర్కింగ్ అధ్యక్షులు షేక్ జావిద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నడ్డి వెంకటేశ్వర, అన్నపరెడ్డి శేఖర్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.వీర రాఘవులు , కర్నూలు జిల్లా అధ్యక్షులు బుడబుక్కల రాఘవేంద్ర , కడప జిల్లా అధ్యక్షులు కత్తి విజయ్ కుమార్ ,దుర్గారావు , తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# వైసిపికి ఓటేస్తే మరో బీహార్‌లా ఆంధ్రప్రదేశ్





-ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్,ఎమ్మెల్యే అభ్యర్థులు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈ ఎన్నికల్లో వైసిపికి ఓటేసి జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో బీహార్‌గా మారే ప్రమాదం ఉందని ఏలూరు పార్లమెంట్ జనసేన,టిడిపి,బిజెపి కూటమి ఎంపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ అన్నారు. ఏలూరు శాంతి నగర్‌లో ఎంపి కాంప్ కార్యాలయంలో ఆదివారం ఏలూరు జిల్లా టిడిపి కూటమి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అధ్యక్షతన ఏలూరు పార్లమెంట్ స్థాయిలో ఉన్న 7 అసెంబ్లీ నియోజక వర్గాల కూటమి ఎంఎల్‌ఏ అభ్యర్థులతో మహేష్ యాదవ్ ఆదివారం బ్రేక్ పాస్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజక వర్గాల ఎంఎల్‌ఏ అభ్యర్థులతోను ఇంచార్జిలతో కూటమి నాయకులతోను ఎంపి అభ్యర్థి పుట్టామహేష్ యాదవ్ పరిచయం చేసుకున్నారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన విచ్ఛిన్నకరంగా సాగిందన్నారు.ఇంతవరకు మనకు స్థిరమైన రాజధాని లేదన్నారు.ఏపి ప్రజల కలల రాజధాని అమరావతిని కాదని జగన్మోహన్ రెడ్డి 3రాజధానులంటూ 3 ముక్కలాట ఆధారన్నారు. రేపు కూటమి ప్రభుత్వంఅధికారంలోకిరాగానే అమరావతిని ఏపి ఏకైక రాజధానిగా కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగుతుందన్నారు. ఏలూరు ఎంపిగా తనను 7అసెంబ్లీ నియోజక వర్గాల నుండి కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకునే అవకాశం చంద్రబాబుకు కల్పించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ కూటమి ఎంఎల్‌ఏ అభ్యర్థి బడేటి చంటి,దెందులూరు ఎంఎల్‌ఏ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్.చింతలపూడి ఎంఎల్‌ఏ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్,కైకలూరు ఎంఎల్‌ఏ అభ్యర్థి కామినేని శ్రీనివాస్,ఉంగుటూరు అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు,పోలవరం అభ్యర్థి చిర్రి బాలరాజు,ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు,జనసేన పిఎసి మెంబర్ గంటాసాల మహలక్ష్మి,మాజీ మంత్రి మారడాని రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధినిచూసి ఓటేయండి

- ప్రభుత్వ విప్ ముదునూరి



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో చేసిన అభివృద్ధిని చూసి మరొకసారి ఆశీర్వదించాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రజలను కోరారు. ఆదివారంపట్టణంలోని 25వ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని పనులను ఈ ఐదేళ్ల కాలంలో పూర్తి చేసామని, పురోగతిలో ఉన్న ఫిషింగ్ హార్బర్, వశిష్ట వారధి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులు పూర్తి చేసేందుకు మరొకసారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కౌన్సిలర్ జిల్లెల్ల దిలీప్ కుమార్, బోసారపు జయప్రకాష్ పలువురు ప్రజాప్రతినిధులు,పార్టీనాయకులు పాల్గొన్నారు.


## 5 వరకు గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి పొడిగింపు



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి ఈనెల 5వ తేదీ వరకు పొడిగించినట్లుఆ పాఠశాలల ఏలూరు జిల్లా కన్వీనర్, అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డిఎస్‌బి శంకరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయ సంస్థఆధ్వర్యంలో50 పాఠశాలలు,10 జూనియర్‌కళాశాలలు,ఒకడిగ్రీ కళాశాల, (సాధారణ, మైనారిటీ) మొత్తం 61 విద్యాలయాలు నడపబడు తున్నాయని ఆయన తెలిపారు. ఈ పాఠశాల,కళాశాలల్లో ఖాళీలు నింపుటకు ఏప్రిల్ 25వ తేదీన పాఠశాల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కళాశాల విద్యార్థులకు మద్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కేంద్రంలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులుఈనెల5లోపుఆన్‌లైన్‌లో http//:aprs.apcfss.in ద్వారా పాఠశాలవిద్యార్థులు100 రూపాయిలు కళాశాల విద్యార్థులు 300 రూపాయిలుచెల్లించిదరఖాస్తుచేసుకోవాలని ఆయన తెలిపారు.

## నూజివీడు గడ్డపై టీడీపి జెండా ఎగర వేయాలి

మాజీ మంత్రి,టీడీపి నేత పార్థసారథి



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** రాబోయేఎన్నికల్లోనూజివీడు నియోజకవర్గంలో విజయం సాధించి, తెలుగుదేశం జెండా ఎగరవెయ్యాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే,, టీడీపి, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థ సారథి అన్నారు. శనివారం రాత్రి అగిరిపల్లి, అమ్మవారిగూడెంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సారథి మాట్లాడుతూపార్టీ బలోపేతం చెయ్యటానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని,పార్టీ అధికారం లోకి రాగానే సమస్యలన్ని పరిషరిస్తానని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ టీడీపి బీసీ సెల్ అధ్యక్షులు ఆరెపల్లి శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ చావటపల్లి లక్ష్మి విక్టర్ బాబు,గ్రామపార్టీఅధ్యక్షులు పామర్తి నరసింహారావు,, సర్పంచ్‌లు నక్కనబోయిన వేణు,దొడ్డపాటిఏసుపాదం, కూరాకుల సాంబశివ రావు,బేక్కంరాజగోపాల్, టీడీపినాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
సోమవారం
1 ఏప్రిల్ 2024
2

# ఎన్‌డిఎ అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ మద్దతు



**పెదవేగి,మేజర్ న్యూస్:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికే మా మద్దతు అని ఎంఆర్పీఎస్ దెందులూరు నియోజకవర్గం ఇన్చార్జ్ జొన్నకూటి జాన్ మాదిగ అన్నారు. మండల కేంద్రం పెదవేగిలో ఆదివారం సమావేశమైన ఏఆర్పీఎస్, ఎయిఎస్పీ ప్రతినిధులు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాలను అనుసరించి ఎన్డీయే కూటమి గెలుపునకు కృషి చేస్తామని ప్రకటించారు. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు చింతమనేని ప్రభాకర్, పుట్టా మహేషకుమార్ యాదవ్ గెలుపే లక్ష్యంగా మాదిగలంతా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ ఎంఎస్పీ నాయకులు యర్రా రఘు,ఉప్పులూరి ఎలీష, దాసరి చంద్రం,తాడిగడప వెంకటపతి,మద్దాల మిఖాయిల్,చొదిమెళ్ళ ప్రసాద్. నిరీక్షణ,రాజేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి నగదు రవాణాలో పత్రాలు తప్పనిసరి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నగదు కన్నా అధిక మొత్తంలో నగదు రవాణా సమయంలో నగదుతో పాటు సంబందించిన పత్రాలు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని, లేనిపక్షంలో నగదును సీజ్ చేయడం జరుగుతుందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి అన్నారు. కైకలూరు రోడ్డులోని మాదేపల్లి వద్ద ఆదివారం ఎంసీసీ,స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలతో కలిసి వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. తనిఖీలో రిటర్నింగ్ అధికారి వెంట తహసీల్దార్ మురార్జీ, ఎంసీసీ,స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాల సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# కొల్లేరు పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

## -డి.యఫ్.ఓ హిమ శైలజ

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎంతో విశిష్టత ఉన్న కొల్లేరు సరస్సును చేపల చెరువులుగా మార్చకుండా, సంప్రదాయక వ్యవసాయంచేసుకుని పర్యావరణాన్ని కాపాడుకుంటు,కొల్లేరు సరస్సు పరిరక్షణలో అందరూ భాగస్వాములవ్వాలని,ప్రజలుఅటవీశాఖకు సహకరించాలని డి.యఫ్.ఓ హిమ శైలజ కోరారు. కొల్లేరుఅభయారణ్యం పరిధిలో 5వ కాంటూర్‌లో చేపల చెరువులు,ఆక్వా కల్చర్ చేయరాదని స్పష్టంచేశారు. రైతుల పట్టా భూములలో సాంప్రదాయక వ్యవసాయం చేసుకునేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని అటవీ శాఖ అధికారులు చెప్తున్నప్పటికి,నిడమర్రు గ్రామంలో వ్యవసాయంకొరకు భూమిని బాగుచేస్తామని చెబుతూ,చేపల చెరువులకు అనుగుణంగా చేస్తున్న త్రవ్వకాలను అటవీశాఖ అధికారులు అడ్డుకునే ప్రయత్నాలు చేశారన్నారు.

జిల్లా యంత్రాంగం,రెవిన్యూ, పోలీస్ వారి సహకారంతో అక్కడున్న ట్రాక్టర్లని బైటకి పంపివేసి,చెరువుల పనులను నిలిపివేయడం



జరిగిందన్నారు. ఆసియా ఖండం లోనే అతి పెద్ద మంచి నీటి సరస్సుగా గుర్తింపు పొందిన కొల్లేరు ని సంరక్షించేందుకు ప్రభుత్వం 1999లో కొల్లేరు సరస్సును కొల్లేరుఅభయారణ్యంగా నోటిఫికేషన్ జారీ చేసిందని ఆమె పేర్కొన్నారు.

# పిఆర్‌ఏఈ కుమారుని వివాహ రిసెప్షన్లో ఎమ్మెల్యే ముదునూరి



**నరసాపురం,మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ ఏ ఈ ఎలమర్తి నాగేశ్వరరావు కుమారుని వివాహ రిసెప్షన్ మా ఊరి కన్వెన్షన్‌లో ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ, ఎంపీడీవో,తాసిల్దార్, పంచాయతీరాజ్ డిఇ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు,పాల్గొన్నారు.

# అప్పారావు పేటలో పోలింగ్ బూత్‌కు 2 రోజుల్లో రంగులు పూర్తి

**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు మండలం అప్పారావు పేటలో 57వ పోలింగ్ కేంద్రమైన యం.పి.పి పాఠశాలకు కొన్ని మరమ్మత్తులు చేసి పాఠశాలకు రంగులు వేయించి ఎన్నికలు విధులు నిరవధికంగా నిర్వర్తించుటకు గాను 2 రోజులలో పని పూర్తిచేయగలమని ఉంగుటూరు నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి నివేదిక సమర్పించారని ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఏలూరు ఆర్.డి.ఓ యన్.యస్.కె.ఖాజావలి ఒక ప్రకటనలో తెలిపారు.



# గ్రేస్ మందిర్‌లో ఘనంగా ఈస్టర్ వేడుక



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ప్రపంచ మానవాళి అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగల్లో ఒకటి ఈస్టర్ పండుగను ఆదివారం జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ లో విశ్వాసులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బి. ఎజ్రాశాస్త్రి నిర్మల శాస్త్రి మాట్లాడుతూ యేసుక్రీస్తు మరణించి తిరిగి మూడో దినమున లేచారని మరణమును సైతము జయించిన విజయశాలి యేసుక్రీస్తు అనిఅన్నారు. ఈ లోకంలోని విశ్వాసులు యేసయ్యను పరిపూర్ణమైన విశ్వాసంతో అనుసరిస్తే వారు మరణించినను మరల పరమందు నిత్యజీవంతో క్రీస్తుతో కూడా మహిమలో యుగయుగములు జీవించే ఉంటారని, అందుకనే ప్రపంచంలోని అత్యధికమైన ప్రజలు యేసుక్రీస్తుని ఆరాధ్య దైవంగా నమ్ముతారని అన్నారు. యేసుక్రీస్తు మతం కాదని ఆయన నిత్య జీవానికి మార్గం అని వారు అన్నారు. ఈస్టర్ పండగ సందర్భంగా మరణించిన పితరులు బరగటి మోషే, రహేలమ్మ, సోదరుడు బరగటి దానియేలు, సోదరి మత్తె హెప్సిబా,సమాధుల వద్ద సంఘస్తులతో ప్రత్యేకమైనా ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం



**పెదవేగి, మేజర్‌న్యూస్ :**పెదవేగి మండలం ముండూరులో ఆదివారం వేకువ జామున జరిగిన అగ్నిప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమైంది. బాధితు లు కట్టుబట్టలతో బయట పడ్డారు. స్థానికులు తెలివిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జుజ్జువరపు చిన్న అనేవ్యక్తికి చెందిన తాటాకిల్లు ఆదివారం తెల్లవారుజామున విద్యుదాఘాతానికి గురై మంటలు అం టుకున్నాయి. స్థానికులు స్పందించడంతో కొంతమేర ఆస్తినష్టం తగ్గింది. ఈస్టర్ పండుగ కావడంతో క్రైస్తవ దేవాలయాల్లో ప్రార్ధనలు చేస్తున్న స్థానికుల వచ్చి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. ఏలూరు అగ్నిమాపక సిబ్బంది వచ్చి. మంటలను పూర్తిస్థాయిలో అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత అలపాటి నరసింహామూర్తి ఆర్థికసాయం అందించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# మానవతా సేవలు మరువలేనివి

## విద్యాశాఖ అధికారి రామకృష్ణ



**పెంటపాడు, మేజర్‌న్యూస్ :** మానవత సేవా సంస్థ పెంటపాడు మండలం నెలవారీ సమావేశం ఆదివారం మానవత జిల్లా అధ్యక్షులు తాడేపల్లి మోహనరావు ఇంటి వద్ద జరిగింది. ముఖ్యఅతిధిగా పెంటపాడు మండల మండల విద్యాశాఖ అధికారి.2 రామకృష్ణ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ సేవలందించడంలో మానవత ఎప్పుడూ ముందంజలో వుంటుందన్నారు. 2023-2024 సంబంధించిన మానవత డైరక్టరిని ప్రారంభించి అందరికీ అందించారు. మానవత జిల్లా అధ్యక్షులు తాడేపల్లి మోహనరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో 113 మండలాల్లో 65 వేలమంది సభ్యులతో, 595 ఫ్రీజర్లు, 68 శాంతిరధాలు, 20 అంబులెన్స్ లు , 15 వాటర్ టాంకర్లతో ప్రజలకు సహాయ సహకారాలు అద్వితీయమైన రీతిలో సేవలందిస్తుందన్నారు. ఈ ఉచిత సేవలను గ్రామీణ ప్రాంతాలకు సైతం అందించే రీతిగా ప్రణాళిక చేస్తున్నామన్నారు.2024-25 సంవత్సరానికి సంబంధించి సభ్యత్వాలు 500 పూర్తి చేయాలనే లక్ష్యంగా తెలిపారు. మార్చురీ ఫ్రీజర్‌ల కొరకు నిర్మించిన షెడ్డు ప్రారంభోత్సవము చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తారాడి పాల్,ఏలూరివీరాస్వామి, వి. వినాయకుడు, ఎస్. రాము, వై. కేశవరావు, ఎన్.రామలింగం,వి.కృపారావు, బి.దావీదు, ఎస్. ప్రభువరం,సిహెచ్ఎస్‌వి నాగేశ్వర రావు , తదితరులు పాల్గొన్నారు.

# 2019 నుండి అసంపూర్తి కట్టడాలు మీ వైఫల్యం కాదా

## - బీసీ నేతలు అంటే అంత చులకనా?

## వైసీపీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత తక్కువ ఖర్చుతో అయ్యే మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ను ఇండోర్ స్టేడియం గా మార్చాలని ప్లాన్ వేశారు, గోరుతో పోయే దానిని గొడ్డలి అన్న చందంగా ఖర్చుల మరింత పెంచి వర్క్ పెండింగ్ కు కారణమయ్యారని వైసీపీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు పేర్కొన్నారు. ఇష్టానుసారం మున్సిపల్ జనరల్ ఫండ్ నుండి అనేక రూపాయలు దుర్వినియోగం చేశారు, రాజకీయాలకు కొత్త అయిన మా పై బురద జల్లడం సరికాదని 20014ఎన్నికల్లో తమరు ఎవరికి తెలుసు అనిఅన్నారు. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మేము చేసిన అవినీతి ఏంటో ఏమైనా ఉంటే నిరూపించండి గుడాల గోపి ఛాలెంజ్ చేశారు.రాజకీయం చేయండి కాని దిగజారుడు రాజకీయం వద్దుబీసీ నాయకులు అంటే అంత చులకనా? అని ప్రశ్నించారు .పుష్కర నిధులు దోచిన డబ్బు ఎవరికిచ్చారో ప్రజలందరికీ తెలుసు అన్నారు,నీ పక్కన ఉన్న నాయకులు ఎవ్వరిని ఎదగనివ్వవు మీ ప్రక్కన తిప్పుకుంటున్న ఏ ఒక్క బీసీ నాయకుడైన మీరు సముచిత స్థానం కల్పించి వారి ఎదుగుదలకు కృషి చేసిన దాఖలాలు చూపించండన్నారు.నువ్వు 10 సంవత్సరాలు ఏమీ చేయలేదు కాబట్టే ఇప్పుడు ఏదో చేస్తానని చెప్పి ప్రజల్లో తిరుగుతూ తప్పుదోవ పట్టించాలను కుంటున్నావ్, ఒక స్మశాన వాటికే అభివృద్ధి చేసి పదేపదే దానినే భూతద్దంలో చూపిస్తున్నావ్, టిట్కో ఇళ్లను బ్యాంకులకు తాకట్టు పెట్టింది రాష్ట్ర ప్రభుత్వం కాదా టిడిపి హయాంలో, కేంద్ర ప్రభుత్వం ఇరువురు కలిపి లబ్ధిదారులను బ్యాంకులో తాకట్టు పెట్టించిన ఘనత మీదేనని, 2019 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయల కట్టే ఇల్లును 50 వేలకు 50వేలుకట్టి ఇల్లును పాతికవేలుకు కుదించింది పేద ప్రజలకు న్యాయం చేసిన జగన్మోహన్ రెడ్డి అన్న సంగతి మీరు ఆత్మ విమర్శ చేసుకోండి అని గుడాల గోపి అన్నారు.

# అభివృద్ధికి, సంక్షేమానికి అండగా నిలబడండి

## -రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**భీమవరం, భీమవరం** నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అండగా నిలబడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కిరాణా మర్చంట్స్ వర్తకులను కోరారు. స్థానిక కిరాణా మర్చంట్స్ భవనంలో ఆదివారం జరిగిన కిరాణా మర్చంట్స్ వర్తకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భీమవరం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న తనకు రానున్న ఎన్నికలలో ప్రజలు అండగా ఉండాలని,నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి తనతో నడవాలని ఆయన కోరారు. ఈ ఐదేళ్ల కాలంలో భీమవరం పట్టణ రూపురేఖలను మార్చడం జరిగిందని, ముఖ్యంగా జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతనంగా పశ్చిమగోదావరి జిల్లా ఏర్పడడంతో జిల్లా కేంద్రాన్ని ఇతర నియోజకవర్గాలకు తీసుకెళ్లడానికి చాలామంది ప్రయత్నం చేశారని అన్నారు. అయితే మంత్రి పదవి కావాలా,జిల్లా కేంద్రం కావాలా అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడిగినప్పుడు తాను మంత్రి పదవి వద్దని, జిల్లా కేంద్రం కావాలని కోరడం జరిగిందన్నారు. తాను మరోసారి ఎమ్మెల్యే అయితే భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని, కాబట్టి వ్యాపార వాణిజ్య వర్గాలు ఈ ఎన్నికలలో వైసీపీకి అండగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య,చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సభాపతి తదితరులు ఉన్నారు.

# అనంతమ్మ చెరువులో అక్రమణలు?

## ఆపేదెవరు అంటున్న నాయకులు!



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో పురపాలక సంఘానికి సమీపంగా ఉన్న సర్వేనెంబర్ 370లో ఒకటిన్నర ఎకరం చెరువు మాయమైంది. ఇదే విషయమై అధికారుల సంప్రదిస్తే పొంతనలేని సమాధానాలు చెబుతూ అక్రమ ఆక్రమణలను చూసి చూడనట్టుగా ప్రోత్సహిస్తున్నారు. గ్రామదేవతగా ఉన్న బలుసులమ్మ దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఈ అనంతమ్మచెరువు స్థానమే. అధికారులు సైతం గ్రామ దేవత కోసం అభివృద్ధి జరుగుతుంటే మిన్న కుండిపోయారు. ఇదే అదునుగా కబ్జారాయుళ్లు పెట్రేగిపోయారు. కళ్యాణ మండపం ఆనుకొని కొన్ని భవనాల నిర్మాణాలు అయితే జరిగాయి. తదనంతర పరిణామాలలో బాలస్వామి కమిషనర్‌గా ఉన్న సమయంలో ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని, అంతకుముందు ఈలినాని శాసనసభ్యులుగా ఉన్న క్రమంలో పలు ఆక్రమణలను తొలగించాలంటూ పలు ఆదేశాలు అయితే అధికారులు జారీ చేశారు. కానీ అవి ఆచరణకు నోచుకోలేదు. ఇదే అదునుగా మరిన్ని అక్రమ కట్టడాలు మంత్రి అనుచరుడు దగ్గర ఉండి ఒక్క రోజులోనే బేస్మెంట్ నిర్మాణం చేపట్టారు. ఇదే విషయమై టౌన్ ప్లానింగ్ అధికారులను సంప్రదించగా ప్రస్తుతం వారు అందుబాటులో లేరని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు వారికి తెలియదని,రేపుపరిశీలిస్తానంటూవిషయందాటవేసే ప్రయత్నం చేశారు.

# ఎల్‌బి చర్లలో "మన కోసం మన నాయకర్"



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** టీడీపీ,బీజేపీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఎల్‌బి చర్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు బీజేపీ ఇంచార్జి పులపర్తి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఎల్‌బిచర్ల గ్రామ ప్రజలు ముఖ్యంగా త్రాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ రోడ్లు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారుఅని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జక్కం బాబ్జి, కలవకొలను తాతాజీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, వాతాడి కనకరాజు, గుబ్బల మార్రాజు,అందే దొరబాబు, ఒడుగు ఏసు, వట్టిప్రోలు సతీష్, జక్కం శ్రీమన్నారాయణ, పోలిశెట్టి నళిని, కటకంశెట్టి సంజీవరావు, కటకంశెట్టి శుభకర్, పొన్నమండ చింతారావు, కొల్లాటి సూర్యప్రకాష్, కంచర్ల ఫణికర్, కంచర్ల ఫణి కుమార్, తోట వెంకటేశ్వర్లు, బైనపాలెం శివ శంకర్, కటకంశెట్టి పార్థసారథి, సీతారామయ్య, కటకంశెట్టి గోవర్ధన్,తోటవిశ్వేశ్వరరావు, గుబ్బల వీరాస్వామి, పొన్నమండ సత్యానారా యణ, కొల్లాటిరాజు మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ,బీజేపీనాయకులు ,కార్యకర్తలు,జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ రంగనాథరాజు ఎన్నికల శంఖారావ పాదయాత్ర



**పెనుమంత్ర, మేజర్ న్యూస్** :మండల కేంద్రం పెనుమంత్రలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ గుడి వద్ద నుండి ఏప్రియల్1వ తేదీ సోమవారం నుండి ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఎన్నికల శంఖారావ పాదయాత్ర ప్రారంభం అవుతుందని మండల వైసిపి అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గం పరిశీలకు రాలు షర్మిల రెడ్డి కూడా పాల్గొంటారన్నారు. కనుక వైసపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే నిమ్మలను మళ్ళీ గెలిపిస్తే టిడ్కో గృహాలు ఉచితం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వంలోపేదలు,మహిళలకుటిడ్కో గృహాలు ఉచితంగా అందించే బాధ్యత ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తీసుకుంటారని ఆయన సతీమణి సూర్యకుమారి అన్నారు. ఆమె ఆదివారం పాలకొల్లు పట్టణ 31 వ వార్డు వడలివానిపేట, శాంతినగర్ ప్రాంతాల్లో టిడిపి జనసేన బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సూర్య కుమారి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే రామానాయుడు కృషితో గృహాలు 90 శాతం పూర్తికాగా జగన్ ప్రభుత్వంలో మిగిలిన 10 శాతం నోచుకోలేదన్నారు. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే గృహాలపై రుణభారం తప్పదని, కూటమి ప్రభుత్వం వస్తే ఉచితంగానే ఎటువంటి రుణం లేకుండా 100 శాతం పూర్తిచేసి ఇవ్వడం జరుగుతుందన్నారు.

పట్టణంలో హిందూ స్మశాన వాటిక,పార్కులు, ఎన్టీఆర్ కళాక్షేత్రం, పలు రహదారులు వంటివి ఎమ్మెల్యే నిమ్మలతోనే సాధ్యపడ్డాయి అన్నారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే రామానాయుడు కు ఓటు వేసి గెలిపించాలని సూర్య కుమారి అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు 31 వార్డు అధ్యక్షులు సబ్బీతి వెంకటరెడ్డి, కార్యదర్శి కిలారి రామారావు, బూసి రాజేష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రోజారమణి రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు టిడిపి పట్టణ అధ్యక్షుడు జీవిమండాదిఅవినాష్ ధనాన్ని సూర్యప్రకాష్, గాదె చిన వెంకన్న, దబ్బా ఎస్తేరు రాణి, పెండ్యాల భవాని దేవగానుగుల వరలక్ష్మి ద్రాక్షరపు జ్యోతి,పాల విజయ కుమారి, తాళ్లూరి విజయలక్ష్మి,పోతుల ఉమా శంకర్,ఉట్ల నరేంద్ర పాల్గొన్నారు.

# వాలంటీర్లపై ఎన్నికల కమిషన్ నిర్ణయం చాలా దారుణం

## -వృద్ధులు, వికలాంగులకు తీరని ద్రోహం చేస్తున్న చంద్రబాబు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** వాలంటీర్లపై ఎన్నికల కమిషన్ నిర్ణయం చాలా దారుణమని, వృద్ధులు, వికలాంగులకు,ఇతర పెన్షనర్లకు చంద్రబాబునాయుడు తీరని ద్రోహం చేస్తున్నాడని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి,నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికే వరప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వృద్ధుల్ని కష్టపెడతారా? అని ప్రశ్నించారు. ప్రజలను ఇబ్బంది పెట్టటమే పనిగా పెట్టుకున్న ఎల్లో బ్యాచ్ ఎల్లో మీడియా టిడిపి అనుబంధ సంస్థలు కు ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబుతారని,అభివృద్ధి సంక్షేమాలను అడ్డుకుంటున్న నీచుడు నారా చంద్రబాబు నాయుడు అనిఅన్నారు. పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లను దూరంగా పెట్టడం దుర్మార్గం అన్నారు. టిడిపి అనుబంధ నకిలీ స్వచ్ఛంద సంస్థ సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఫిర్యాదుతో ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇవ్వడం దారుణం అని,దివ్యాంగులు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు 66 లక్షల 40 మంది లబ్ధిదారులకు మళ్ళీ టిడిపి పాలనలో మాదిరిగా ఇబ్బందులకు గురి చేయడానికి చంద్రబాబు బరితెగించారని, చంద్రబాబు సేవలోనే తరిస్తున్న నిమ్మగడ్డ రమేష్ కుమార్ పేదలకు తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. నిమ్మగడ్డ రమేష్ కుమార్ పూర్తిగా చంద్రబాబు రాజకీయ ప్రయోజనాల కోసమే మొదటి నుంచి పని చేస్తున్నారని అన్నారు. అవ్వ,తాతలకు, పేదల సంక్షేమానికి ,చంద్రబాబు తూట్లు పొడవటమేనని,ఎలక్షన్ కమిషన్ తన నిర్ణయాన్ని పున: పరిశీలించాలని పెరికే వరప్రసాదరావు కోరారు.

# మద్దిపాటి సమక్షంలో టిడిపిలోకి భారీగా చేరికలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని గుణ్ణంపల్లి పంచాయతీ తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన సుమారు 30 మంది వైయస్సార్సీపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు.మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఆధ్వర్యంలో మారంపల్లిలోని ఆయనస్వగ్రామమునందు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు వారికి పార్టీ కండువా కప్పిసాదరంగాపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మద్దిపాటి మాట్లాడుతూ పార్టీకి పూర్వవైభం తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బొల్లారెడ్డి సూరిబాబు రెడ్డి, చాట్రాది శీను, తూంపాటి జస్వంత్, అశోక్, మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి) తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో మావోయిస్టు అరెస్టు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన మావోయిస్టును పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కొద్దిరోజులుగా తాపీ కార్మికులతో కలిసి పనిచేస్తున్న యువకుడు మావోయిస్టు అని తెలియడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. జార్ఖండ్ చెందిన రాహుల్ కేసరి బృందంపై ఆ రాష్ట్రంలో గతంలో కేసు నమోదైంది. ఈ బృందంలో నలుగురు అరెస్టవగా రాహుల్ కేసరి తప్పించుకుని కొద్ది రోజులు హైదరాబాద్లో తలదాచుకున్నాడు. అక్కడ్నుంచి.15 రోజుల కిందట భీమవరం వచ్చి ఇతర రాష్ట్రాల కార్మికులతో కలిసి తాపీ పనులు చేస్తున్నాడు. సెల్ఫోన్ ఆధారంగా అతని జాడ గుర్తించిన జార్ఖండ్ పోలీస్ అధికారులు. భీమవరం మార్కెట్ యార్డు పరిసరాల్లో పోలీసులు,జార్ఖండ్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం సభ్యులు కాపుకాసి అతడిని అదుపులోకి తీసుకున్నారు.

# వెంప, కొత్త పూసలమర్రు గ్రామాల్లో కూటమికి షాక్

### -వైసిపిలో చేరిన జనసేన,టిడిపి నాయకులు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం మండలం లోని వెంప, కొత్త పూసలమర్రు గ్రామాల్లో జనసేన టిడిపి నాయకులకు షాక్ తగిలింది. ఈ 2 గ్రామాలకు చెందిన టిడిపి,జనసేన నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున వైసిపి పార్టీలో చేరారు. ఆదివారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వారు వైసీపీ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి పార్టీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసమే పనిచేస్తున్నారని అన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై చంద్రబాబు ఆయన కూటమి అనేక కుట్రలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబడ్డారని అన్నారు. భీమవరం మండలంలో శాశ్వత ప్రాతిపదికన త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జల జీవన్ మిషన్ పథకంలో ఇప్పటికే పలు గ్రామాలలో ఉచితంగా పైప్ లైన్ వేయడం జరిగిందని అన్నారు. టిడిపి జనసేన పార్టీల నుండి వైసీపీలో చేరిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, కొత్త పూసలమర్రు గ్రామ సర్పంచ్ జల్లా కొండయ్య, ఎంపీటీసీ తిరుమాని తులసిరావు, కొల్లాటి సోమరాజు,తిరుమాని శ్రీనివాస్, బస్వాని గోవింద్, బస్వాని నాని, వెంప గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి కృష్ణంరాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణం రాజు, దాట్ల శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు జగన్‌కి లేదు



పల్లెపోరులో కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** గత ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలన్నీ అమలు చేశానంటేనే ప్రజలను ఓటు వేయమని అడుగుతున్న జగన్‌కు రాష్ట్రంలో ఓటు అభ్యర్థించే హక్కు లేదని ఎన్డీఏ కూటమి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.తాడేపల్లిగూడెం మండలం అప్పారావుపేటలో ఆదివారం నిర్వహించిన పల్లెపోరు కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను మద్యపానం నిషేధం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ రాష్ట్రం మొత్తం కలిపి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు. గంజాయి వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ యువత జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. జగన్ ను ఇంటికి సాగనంపేందుకు ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, తాను చేసిన పాపానికి జైలు ఊసలు లెక్క పెట్టడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమశంకర్ రావు కూటమి అభ్యర్థి గెలుపుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్ ముప్పిడి రమేష్, ముత్యాల సత్యనారాయణ, పలువురు నాయకులు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల యువ నాయకుడు బొండాడ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** గుణ్ణంపల్లి మాజీ సర్పంచ్ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు బాలం వెంకటేశ్వరరావు కూమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైనూతన వధూవరులను ఆశీర్వదించిన మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్నబాబు ఈ క్రమంలో సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, డిసిఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకట కృష్ణారెడ్డి, ఐ.ఎస్ జగన్నాధపురం సర్పంచ్ పసుపులేటి ఏసుబాబు, నారాయణపురం సర్పంచ్ దిలీప్, గ గుండుగొలనుకుంట పార్టీ ప్రెసిడెంట్ నాగసుబ్రహ్మణ్యం, జగదీష్, మణికంఠ పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత సుందరయ్య గుండెపోటుతో మృతి



**పెదవేగి, మేజర్ న్యూస్:** పెదవేగి మండలం విజయరాయి గ్రామం టిడిపి పార్టీ సీనియర్ నాయకులు సుందరయ్య ఆదివారం సాయంత్రం గుండె పోటుతో మరణించారు . వారి మరణం టిడిపికి తీరని లోటని ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు.

## వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు





**కైకలూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతివారిఆదేశాల మేరకు రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డిఎస్పి ఈ. శ్రీనివాసులు పర్యవేక్షణలో కైకలూరు రూరల్ సీఐ బి. కృష్ణకుమార్ , రూరల్ ఎస్సై టి.రామకృష్ణ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పందిరిపల్లిగూడెం, శృంగవరపాడు, ఆలపాడు పల్లివాడ గ్రామాల నందు సిఆర్పిఎఫ్ బలగాలతో పోలీసుకవాతు నిర్వహించారు. వదర్లపాడు బ్రాంచ్ సెంటర్ నందు రహదారిపై వాహనాలు తనిఖీ చేసినారు.

## ఘనంగా క్రీస్తు పునరుద్దాన ఆరాధనలు

**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** క్రీస్తు పునరుద్దాన ఈస్టర్ డే ను ముదినేపల్లి మండలంలో ఆనందత్సాహలతో జరుపుకున్నారు. ఈ సందర్బంగా గత 40 రోజులుగా క్రైస్తవులు నిర్వహిస్తున్న ఉపవాసాలు, మేరీమాత మాలదారుల దీక్షలు ఆదివారంతో ముగిసాయి. తెల్లవారుజాము నుంచి ముదినేపల్లి ఆర్సీఎమ్ చర్చలో ఫాదర్ మరియన్న, ఉదయకాలపు ఆరాధన ఎల్ఇఎఫ్, సిఎస్ఐ, బాప్టిస్ట్, సాల్వేషన్ ఆర్మీ, చర్చ్ అఫ్ క్రైస్ట్, పెంతేకోస్తు చర్చిల్లో పాస్టర్ ఇమ్మానుయేల్,కెజెప్రభుదాస్,కోరనేలియస్ఏసురత్నం, పి.నిరీక్షణ్, అర్జా యోహాన్,యెరిచర్ల ఫ్రాన్సిస్, బండి ఇమ్మానుయేల్, సుధాకర్, ఏపూరి పీటర్ పాల్దైవధ్యానలు,వాక్యసందేశాలు అందజేశారు. సంఘాల్లో ఈస్టర్ శుభాకాంక్షలు అందజేసి స్వీట్లు పంచారు.

## సీఎం చిత్రపటంపై ఆకతాయిలు ముసుగులు తొలగింపు

**ఏలూరు/ముదినేపల్లి, మేజర్‌న్యూస్ :** ముదినేపల్లి మండలం ముదినేపల్లి గ్రామంలో వై.ఎస్.ఆర్. విగ్రహం స్లాబ్ పైన ఉన్న పార్టీ రంగులకు వేరే రంగులు వేసి, మూయడం జరిగిందని కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పొద్దువాక గ్రామ పంచాయతీ పరిధిలో బోర్డుపై రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటమును గతంలోనే మూసివేయడం జరిగినది, కానీ ఎవరో ఆకతాయిలు ముసుగులు వేసిన వాటిని తొలగించా రని, అయినప్పటికీ బోర్డుపై గల స్టిక్కర్లు తొలగించుట జరిగినదని భాస్కర్ తెలియజేసారు.

# ప్రతి పేదవారి ఆర్థిక స్వాలంబనే ధ్యేయం





### ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు

**కలిదిండి, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వాలలో సాధ్యం కానీ విధంగా ప్రతి గ్రామమును అభివృద్ధి పరిచి పేదవారి ఆర్థిక స్వాలంబనే ద్యేయంగా పాలన సాగిస్తుంటే ఈ ప్రతి పక్ష నాయకులు ఓర్వలేక పోతున్నారని అలాగే గత ప్రభుత్వంలో మంత్రిగా ఈ ప్రతిపక్ష నాయకుడు దోచుకుని దాచుకొని కేవలం పదవి కాంక్షతోనే దుష్ప్రచారం చేస్తున్నారని మరి ఈ నాలుగు సంవత్సర కాలంలో ఎక్కడ ఉన్నట్లు? కోవిడ్ సమయంలో ఎవరికైనా సాయం అందించారా? అది లేదు? వారి ప్రభుత్వం ఉన్నపుడు చెయ్యలేనిది, ప్రతిపక్ష నాయకుడుగా ఉండి సాయం చెయ్యలేనిది కైకలూరు అభివృద్ధి నాతోనే జరుగుతుంది అనటం హాస్యస్పదంగా ఉన్నదని ఇలాంటి మాటలు మాత్రమే చెబుతున్న నిన్ను, చంద్రబాబు ను నమ్మే స్థితిలో ప్రజలెవ్వరు లేరని. కొల్లేరు అభివృద్ధి గురుంచి జల జీవన్ మిషన్ గురుంచి మాట్లాడుతున్నావు మీ ప్రభుత్వములో మునిపెన్నడు చెయ్యని విధంగా కొల్లేరు గ్రామాలను అభివృద్ధి చేసి నియోజకవర్గంలో 109కోట్ల రూపాయల జలజీవన్ మిషన్ నిధులు ఉపయోగించి నీటి సదుపాయం కల్పించామని మీలా దోచుకుని దాచుకోలేదని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కలిదిండి పరిధిలోని 8వ.వార్డులలో 6వ.రోజుగా జరిగిన గుడ్ మార్నింగ్ కలిదిండి కార్యక్రమమునకు నాయకులతో కలసి పాల్గొని ప్రజలకు శుభోదయం పలుకుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రజాపాలన చేస్తున్న జగన్ని ఆశీర్వదించాలంటూ ప్రజలకు అభివాదం తెలిపారు. పెద్ద ఎత్తున ప్రజలు ఎమ్మెల్యే కి స్వాగతం పలుకుతూ దుశ్శాలువాలు కప్పి వారి చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం సుస్థిర అభివృద్ధి చెందేలా అన్ని గ్రామాలకు మౌలిక వసతులు జగన్ కల్పించారని, ఈ గుడ్ మార్నింగ్ కార్యక్రమంతో ప్రజల మధ్యకు వెళుతుంటే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఏ గడప గడపకు వెళ్లిన ప్రతి ఒక్కరు అన్ని విధాలా మాకు సంక్షేమం,అభివృద్ధి అందిస్తున్న జగన్‌కే మామద్దతని తెలుపుతున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశరరావు, మండల పార్టీ అధ్యక్షులు తిరుమాని రమేష్, సర్పంచ్ మసీముక్కు మారుతి ప్రసన్న వెంకటేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ కొల్లాటిసత్యనారాయణ, నీలి సుమన్,నీలపాల వెంకటేశ్వర రావు,గోపాలపురం సర్పంచ్ అనపర్తి వడ్డీకాసులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగంపై వృద్ధులతో అవగాహన సదస్సు



ఏలూరు,మేజర్‌న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా స్వీప్ నోడల్ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ చెప్పారు. ఆదివారం, స్థానిక వృద్ధాశ్రమంలో (ప్రేమాలయం) స్వీప్ కార్యక్రమాలలో భాగంగా ఓటుహక్కు వినియోగంపై వృద్ధులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో 92 శాతం ఓటింగ్ జరిగే విధంగా స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో గత 40 రోజుల నుంచి 1757 పైగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వాట్సాప్ మెసేజ్, ఫొటోలు ద్వారా ఎన్నికలకు సంబంధించిన నిజమైన, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు 9491041435 వాట్సాప్ నెంబరుకు కూడా పంపవచ్చన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.ముక్కంటి మాట్లాడుతూ 85 సంవత్సరాలు దాటినా వృద్ధ ఓటర్లకు హోమ్ ఓటింగ్ సదుపాయం భారత ఎన్నికల సంఘం కల్పించిందని అన్నారు. కార్యక్రమంలో ప్రేమాలయం అధినేత వెంకటేష్ గురూజీ, ఏలూరు తహశీల్దారు ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలపై ఉక్కు పాదం మోపిన జగన్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుదన్నుగా నిలుస్తారన్న అక్కసుతోనే సీఎం జగన్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత వారిపై ఉక్కపాదం మోపి అణచివేశారని ఏలూరు అసెంబ్లీ టిడిపి,జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి, జనసేన ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏలూరు 41, 42 డివిజన్ చోడిదిబ్బ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన జయహో బీసీ సభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబూటకపు మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వంలో 74 మంది బీసీలు హత్యకు గురయ్యారని, 8వందల మందిపై అక్రమ కేసులు బనాయించారని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వంలో బీసీలపై దాడులు పెరిగాయని, కూటమి అధికారంలోకి రాగానే బీసీల రక్షణకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకువస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బౌరోతు బాలాజీ,41వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జాగాని సంతోషి ప్రసాద్, ఈదిబిల్లి రామ్ లక్ష్మణ్ ,42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ త్రిపార్ణ రాజేష్, ఎగిరెడ్డి శంకర్ 42వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ అగ్గాల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్,వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ–జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్న క్రైస్తవ సోదరులు




**పెదవేగి,మేజర్‌న్యూస్ :** ఈస్టర్ పండుగను పురస్కరించుకొని పెదవేగి మండలంలోని చర్చిలలో ప్రత్యేక పూజా కార్యక్రమాల ను నిర్వహించారు.న్యాయం పల్లి విచారణలోఫాదర్ బాలస్వామి ఆధ్వర్యంలో క్రీస్తు పునర్థానవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విశ్వాసులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీస్తు పునరుత్థానం చేసిన రోజును ఈస్టర్‌గా క్రైస్తవులు జరుపుకుంటారని క్రైస్తవుల ముఖ్యమైన పండుగలలో ఈస్టర్ కూడా ఒకటని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో న్యాయంపల్లి విచారణ పరిధిలోని విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించాలి



పెదవేగి,మేజర్‌న్యూస్ : పెదవేగి మండలంలో ఆదివారం పసుపులేటి భార్గవ్ ఆధ్వర్యంలో జనసేన,తెలుగుదేశం పార్టీల నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనసేన,టిడిపి,బిజెపి పార్టీల దెందులూరు కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్,జనసేన రాష్ట్ర కార్యదర్శి ఘంటసాల వెంకటలక్ష్మి, ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి,మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతు జగన్ రెడ్డి వల్ల మోసపోయిన రాష్ట్ర ప్రజలకు జగన్ రెడ్డి అమలు చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను అర్ధమయ్యేలా వివరించాలని కోరారు. దెందులూరు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్‌ని, ఎంపీ కూటమి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు,వీర మహిళలు,తెలుగు మహిళలు,వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకల్లో వైసిపి అభ్యర్థులు సునీల్,విజయరాజు



**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం భోగోలు, దర్మాజీగూడెం గ్రామాల్లో ఈస్టర్ డే సందర్బంగా ఆదివారం క్రైస్తవ ప్రార్ధన మందిరాల్లో ఏలూరు వైసీపీ పార్లమెంట్అభ్యర్థికారుమూరి సునీల్ కుమార్,నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు ప్రార్ధనలో పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర కార్మిక శాఖ వైస్ చైర్మన్ నవీన్ బాబు,లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, పలువురువైసీపీ నాయకులుకార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాలంటీర్లపై పగపట్టిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలి

### ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు



**పోడూరు,మేజర్‌న్యూస్:** వలంటీర్లుపై పగబట్టిన చంద్రబాబు తన జేబుసంస్థ ద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించారని వైఎస్సార్‌సీపీజిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యేచెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. ఆదివారంవిలేకర్లతోమాట్లాడుతూ వారి ఫిర్యాదుతోఈసీతీసుకొన్న నిర్ణయంతోఅవ్వాతాతలకుద్రోహం జరుగుతుంద న్నారు. దేశానికే ఆదర్శంగా వలంటీరు వ్యవస్థ ఆదర్శంగా నిలిచిందన్నారు. వలంటీరు వ్యవస్థను ఇతర రాష్ట్రాలు అమలు చేయడానికి సిద్దం అవుతున్న తరుణంలో చంద్రబాబు, వారికూటమి నాయకులు నిత్యం వలంటీర్లుపై దుష్ప్రచారంచేయడం ,విమర్శలుచేయడం పరిపాటిగా మారిందన్నారు.ఓ రోజు టెర్రరిస్టు అంటున్నారు.మరోరోజుఉన్మాది అంటున్నారనిదుయ్యబట్టారు .ఒక్కోసారి సన్నాయి నొక్కులు నొక్కుతూ వలంటీరు వ్యవస్థను కొనసాగిస్తానంటూనే పిర్యాదు చేస్తూ వారిని మానసిక క్షోభకు గురి చేస్తున్నారన్నారు. వలంటీర్లులో70శాతంకు పైగా మహిళలలే ఉన్నారన్నారు. వారిని కించ పరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న నాయకులను చంద్రబాబు అదుపు చేయడం మాని, మరింతగా రెచ్చగొడుతున్నారన్నారని శ్రీరంగనాథరాజు ఆరోపించారు. వలంటీర్లుపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు. పారదర్శకంగా సంక్షేమాన్ని అందించారన్నారు.చంద్రబాబు మానస పుత్రులు జన్మభూమి కమిటీ సభ్యులుఅవినీతికిఅనవాలుగా మిగిలిపోయా రన్నారు. దీంతో ఓర్వలేని చంద్రబాబు తన జేబు సంస్థ ద్వారా పిర్యాదుచేయించారనిఆరోపించారు.అంతేగాకుండా, నిత్యం వారిని వెంటాడుతూ పిర్యాదుచేయిస్తున్నారన్నారు.వారినితీవ్ర మానసికంగా హింసించారన్నారు. ఈసీ నిర్ణయం వలన అవ్వాతాతలు మరోసారి మండుటెండలో ఫించన్లకు కోసం వేచిచూడాలన్సినపరిస్థితి ఏర్పడిం దన్నారు.చంద్రబాబుకుతగినబుద్దిచెప్పాల్సినతరుణం ఆసన్నమైంద న్నారు. ప్రజలు చంద్రబాబును తరిమి కొట్టడం ఖాయమన్నారు.